ప్రజాశక్తి

ఆదివారం 4 మే 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

రైతు కంట కన్నీరు

● భారీగా దిగజారిన బిపిటి ధర ● గత ఏడాది 75 కిలోల బస్తా రూ.2100

● ఈ ఏడాది రూ.1600 మాత్రమే ● అప్పులపాలయ్యామని రైతుల గగ్గోలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

బిపిటి 5204 ధాన్యం పండించిన రైతులకు కష్టాలు, కన్నీరే మిగులుతున్నాయి. మార్కెట్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు పతనమవ్వడంతో పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు రావడం లేదని రైతులు వాపోతున్నారు. రైతు సేవా కేంద్రాల్లో (ఆర్‌ఎస్‌కె) ఈ తరహా ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయకపోవడంతో అత్యంత నాణ్యమైన ధాన్యాన్ని కారు చౌకగా అమ్ముకుని నష్టపోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

బాపట్ల వ్యవసాయ పరిశోధనా క్షేత్రం రూపొందించిన బిపిటి 5204 వరి వంగడం సన్న బియ్యం (సూపర్‌ఫైన్) అత్యంత ప్రాచుర్యం పొందాయి. రాష్ట్రంలోని అత్యధిక సంఖ్యలో ప్రజలు ఈ బియ్యాన్ని ఆహారంగా వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి తర్వాత కనీస మద్దతు ధరకన్నా ప్రతిఏటా బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధర చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేస్తారు. గత రెండేళ్లుగా ఈ తరహా 75 కిలోల ధాన్యం మార్కెట్లో రూ.2 వేల నుంచి రూ.2,100కు వ్యాపారులు పోటీ పడి కొనుగోలు చేశారు. ఇతర రకాలతో పోలిస్తే మార్కెట్ ధర ఆశాజనకంగా ఉండటంతో ఈ సీజన్లో కృష్ణాజిల్లాలో 49,469 ఎకరాల్లో బిపిటి 5204 రకం వరిని రైతులు సాగు చేశారు. కానీ పంట చేతికి వచ్చే సరికి ధర పతనమైంది. బిపిటి ధాన్యం ధర రూ.1600లకు పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే బస్తాకు రూ.500 తగ్గింది. ఎకరాకు సగటున 30 బస్తాల వరకు దిగబడులు వస్తాయి. తగ్గిన మార్కెట్ ధరను పరిగణలోకి తీసుకుంటే రైతులు ఎకరాకు రూ.15 వేలు కోల్పోతున్నారు. ఆర్‌ఎస్‌కెల ద్వారా కొనుగోలు



చేసిన బస్తా ఏ గ్రేడ్ ధాన్యానికి ఈ సీజన్లో కనీస మద్దతు ధర రూ.1740 ప్రభుత్వం రైతులకు చెల్లించింది. అయితే ఆర్‌ఎస్‌కెల్లో బిపిటి రకం ధాన్యాన్ని అమ్ముకోడానికి ప్రభుత్వం అవకాశం కల్పించలేదు. దీంతో రైతులు అత్యంత నాణ్యమైన ధాన్యాన్ని కారు చౌకగా వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది.

రూ.3 లక్షల అప్పులు మిగిలాయి

గుమ్మడి సాంబశివరావు, కౌలు రైతు, దింటిమెరక, కోడూరు మండలం

20 ఎకరాల్లో బిపిటి 5204 సాగు చేశా. ఎకరాకు ఎనిమిది బస్తాల వరకు కౌలు చెల్లించా. రూ.35 వేలు పెట్టుబడి పెడితే 26 బస్తాలు దిగుబడి వచ్చింది. బస్తా రూ.1600కు అమ్ముకుంటే రూ.3 లక్షల అప్పులు మిగిలాయి.

ఆర్‌ఎస్‌కెల్లో కొనుగోలు చేయలేదు

ఎడమ సురేష్, రైతు, కోడూరు

కోడూరు, దింటిమెరకలో ఏడు ఎకరాల్లో బిపిటి రకం ధాన్యం సాగు చేశా. గతంలో ఎప్పుడూ ఎక్కువ ధర చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేసేవారు. ఈ ఏడాది ధాన్యానికి ప్రభుత్వం ఎంఎస్‌పి రూ.1740 నిర్ణయించింది. ఈ ధరకైనా అమ్ముకుందామని ఆర్‌ఎస్‌కెకు వెళితే బిపిటిని కొనడం లేదని చెప్పారు. దీంతో మధ్య దళారులకు బస్తా రూ.1600లకు అమ్ముకోవాల్సి వచ్చింది.

రాజధాని రైతుల్లో అసంతృప్తి

● చట్టబద్దత, నిధులు, సహకారంపై ప్రధాని నోరు మెదపకపోవడంపై అసహనం

● పొగడ్తలు తప్ప హామీలు పొందలేకపోయారని కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం

ప్రజాశక్తి - గుంటూరు ప్రతినిధి

రాజధాని అమరావతికి రూ.49 వేల కోట్ల అంచనాలతో చేపట్టనున్న పనులకు ప్రధాని మోడీ వెలగపూడిలో రెండోసారి అత్యంత ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనులకు ఆయన కేవలం స్విచ్చాన్ చేసి నిధులు, సహకారం గురించి ఎటువంటి హామీలు ఇవ్వకుండానే ఈ ప్రక్రియను ముగించారు. ఈపనులన్నీ గతంలో 2014–19 మధ్య ప్రారంభించగా వివిధ దశల్లో ఆగిపోయాయి. వీటిని తిరిగి పూర్తి చేసే పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మరోసారి వందలాది కోట్లు ఖర్చు చేశారు. ఆర్భాటంగా సభ నిర్వహించి శంకుస్థాపన శిలాఫలకాలను ప్రధానితో ఆవిష్కరింపజేశారు. అయితే ప్రధాని నుంచి రాజధాని ప్రాంతానికి ప్రత్యేకంగా ఎటువంటి నిధులను టిడిపి కూటమి ప్రభుత్వ నేతలు పొందలేకపోయారు. రైతులు తాజాగా డిమాండ్ చేస్తున్న రాజధాని చట్టబద్దతపై ప్రధాని నుంచి ఎటువంటి హామీని కూడా పొందలేకపోయారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరూ ఈ విషయాలను ప్రస్తావించలేదు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని రైతులను ఇబ్బంది పెట్టిందని చెబుతున్న కూటమి నాయకులు ఈసారైనా అమరావతి నిర్మాణం నిమిత్తం దానికి చట్టబద్దత కల్పించడానికి ప్రాథమికంగా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కొత్త రాజధానికి కనీస వసతులు కేంద్రం నుంచి ఇంత వరకు కల్పించలేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అడగటం లేదు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ప్రకటించడం ఊదరగొట్టడం మినహా రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల భవిష్యత్తుపై ఎటువంటి హామీని ప్రధాని మోడీ నుండి కూటమి నేతలు పొందలేకపోయారు. 2019–24 మధ్య అమరావతిని వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నా కేంద్రం నోరుపెదపలేదని మోడీపై ఇప్పటికే రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని రైతులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే వచ్చే మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తిచేయడంతోపాటు తమకు అందాల్సిన సౌలభ్యాలపై కూటమి ప్రభుత్వం అందిస్తుందో లేదో అని రైతుల్లో ఆందోళన నెలకొంది.



ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని ఆ ప్రాంత రైతులకు హామీ ఇచ్చారు. కానీ శుక్రవారం వెలగపూడిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని వద్ద ఈ అంశాన్ని సిఎం ప్రస్తావించకపోవడంతో రైతుల్లో అసంతృప్తి ఏర్పడింది. అమరావతి రైతులకు భరోసా కల్పించేలా చట్టం తెస్తామని హామీ ఇప్పించి ఉంటే తమకు కొండంత ధైర్యం ఉండేదని రైతులు చెబుతున్నారు. రాజధాని అమరావతికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకు మౌలికంగా కొన్ని ప్రాథమిక అంశాలను కూడా పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. రాజధాని కేంద్రంగా అమరావతికి పోస్టల్ శాఖలో పిన్ కోడ్ లేదు. టెలికం శాఖకు సంబంధించి ఎస్‌టిడి, ఐఎస్‌డి కోడ్ లేదు. రాజధానిని ఓ మెగా కార్పొరేషన్ చేసి ఎన్నికలు నిర్వహించాలని రాజధాని రైతులు కోరుతున్నారు. దీనిపై ఇంత వరకు ఏనిర్ణయం జరగలేదు. రాజధాని ప్రాంతంలో అంతర్గతంగా నివాసాల మధ్య మౌలిక సదుపాయాల కోసం గ్రేటర్ అమరావతిగా ప్రకటిస్తే కేంద్రం నుంచి నేరుగా నిధులు వస్తాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం రుణం ఇప్పించిందన్న కృతజ్ఞతతో మోడీని పొగడడం తప్ప ప్రత్యేకంగా నిధులు, గ్రాంట్లు ఏమీ అమరావతికి తెప్పించుకోలేకపోతున్నారని రాజధాని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. అంతేగాక రూ.49 వేల కోట్లతో రూ.35 వేల కోట్లు ఇప్పటి వరకు వివిధ బ్యాంకుల నుంచి రుణంగా పొంది ప్రభుత్వం చేపట్టనున్న నిర్మాణాలకు సంబంధించి అంచనాలను కూడా భారీగా పెంచారన్న విమర్శలు కూడా వస్తున్నాయి.

నీట్‌కు పటిష్ట ఏర్పాట్లు

● నేడు 31 కేంద్రాల్లో పరీక్ష

● ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో 14,721 మంది అభ్యర్థులు

● ప్రత్యేకాధికారుల నియామకం

● ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్లు బాలాజీ, లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ అర్బన్), కలెక్టరేట్ (కృష్ణా) : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నీట్–2025 పరీక్ష నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. వైద్య కళాశాలల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్లో జరుగుతుంది. అర్హత కలిగిన పీడబ్ల్యూడీ అభ్యర్థులకు సాయంత్రం ఆరు గంటల వరకు అవకాశం ఉంటుంది. ఎన్‌టిఆర్ జిల్లాలో 13,625 మంది అభ్యర్థులకు 28 కేంద్రాలను, కృష్ణాజిల్లాలో 1096 మందికి మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కృష్ణాజిల్లాలో మచిలీపట్నంలోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, మచిలీపట్నం రుద్రవరంలోని కృష్ణ విశ్వవిద్యాలయం కళాశాల, గన్నవరంలోని విఎస్‌ఎస్‌టి జాన్స్‌హెచ్‌ఎస్‌ఎస్‌లో పరీక్షలు జరుగుతాయి. ముగ్గురు పర్యవేక్షకులను, ఇద్దరు సమన్వయకర్తలను నియమించారు. కృష్ణాజిల్లా నోడల్ అధికారులుగా మచిలీపట్నం, గుడివాడ ఆర్‌డిఒలను, సహాయ నోడల్ అధికారులుగా మచిలీపట్నం, పెడన, గన్నవరం తహశీల్దార్లు, సిఐలు వ్యవహరిస్తారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం 11 గంటల వరకు విద్యార్థులను లోనికి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షా కేంద్రాల సమీపంలో నెట్ సెంటర్లు, జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచుతారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సజావుగా చేరుకుని తిరిగి వెళ్లేందుకు వీలుగా ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేకంగా ఆర్‌టిసి బస్సులను నడుపుతారు.

పరీక్ష నిర్వహణపై శిక్షణ

విజయవాడలోని రైతు శిక్షణ కేంద్రంలో శనివారం సెంటర్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ లక్ష్మీశ సూచనలు చేశారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఆదిశేషుశర్మ, వెంకటేశ్వరరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ డి.కె.బాలాజీ శనివారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్ రావు, అదనపు ఎస్‌పి వివి నాయుడు, డిఆర్‌ఒ కె.చంద్రశేఖరరావు, మచిలీపట్నం, గుడివాడ ఆర్‌డిఒలు కె.స్వాతి, జి బాలసుబ్రమణ్యం, సిపిడిసిఎల్ ఎస్‌ఇ సత్యానందం, ఆర్‌టిసి డిపిటిఒ వాణిశ్రీ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ శర్మిష్ట, సమన్వయకర్త కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ హుస్సేన్, మచిలీపట్నం, పెడన, గన్నవరం తహశీల్దార్లు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ డి.కె.బాలాజీ

ప్రశాంతంగా ఎపిపిఎస్‌సి పరీక్షలు

● తొలి రోజు 1,801 మందికిగాను 1,161 మంది హాజరు

● ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎపిపిఎస్‌సి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో మొత్తం 1,801 మంది అభ్యర్థులకుగాను 1,161 మంది 64.46 శాతం మంది హాజరయ్యారు. ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. రాత పరీక్ష (ట్యాబ్ ఆధారిత, డిస్క్రిప్టివ్) ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు జరుగుతుంది. విజయవాడలో ఆరు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నగరంలోని బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఫర్నీచర్, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలన్నారు. భద్రతాపరంగా కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.



పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు 11.85 కోట్లు

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాశక్తి - విజయవాడ : నగర ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025 అమలుకు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం అధికారులతో కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై మాట్లాడారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025కు రూ.11.85 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నగరంలోని అన్ని హ్యాండ్ బోర్లు రిపేర్ చేసి, ఫ్లషింగ్ చేయించి పూర్తిగా పనిచేసేలా మార్పులు చేపట్టారని, నీటి ఎద్దడి మరియు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అదనంగా హ్యాండ్ బోర్లు మరియు పవర్ బోర్లు ఏర్పాటు చేశారని, నీటి సరఫరాకు ఉపయోగించే అన్ని మోటార్లను రిపేర్ చేసి పనిచేసే స్థితికి తీసుకువచ్చారని, నీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితుల్లో తక్షణం మోటార్‌లను మార్చేందుకు స్టాండ్ బైగా అదనపు మోటార్లు మరియు పంపులు కొనుగోలు చేశారని అన్నారు.నీటి పైప్‌లైన్‌లు మరియు వాల్వుల్లో ఏవైనా నష్టం/విచ్ఛిన్నం చోటుచేసుకున్నపుడు వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన పైప్, వాల్వ్ స్పేర్ మటీరియల్‌ను నిల్వలో ఉంచారని, హెడ్ వాటర్ వర్క్స్, బూస్టర్‌లకు జనరేటర్లు సరఫరా కోసం టెండర్లు ఖరారు చేసి, ఏజెన్సీని ఎంపిక చేశారని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే ఉపయోగించేందుకు జనరేటర్లు సిద్ధంగా ఉంచారని, మోటార్లకు సంబంధించిన అన్ని ప్యానెల్ బోర్డులు సర్వీసింగ్ చేయబడి, అవసరమైన స్పేర్ పార్ట్స్ స్టాక్‌లో ఉంచబడ్డాయి, తద్వారా నీటి సరఫరాలో అంతరాయం జరగకుండా ఉంటుందని కమిషనర్ అన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడానికి టెండర్లు ఖరారు చేశారని, డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా నీటి సరఫరా చేస్తున్నారని, మరమ్మతులలో ఉన్న కంట్రోల్ వాల్వులను కొత్త వాల్వులతో భర్తీ చేశారాని, ఇవి ప్రధానంగా ఈఎల్‌ఎస్‌ఆర్‌లు, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లో అమలు చేస్తారని కమీషనర్ తెలిపారు. నీటిలో నాణ్యతను కాపాడేందుకు కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా ఈఎల్‌ఎస్‌ఆర్‌లు, జిఎల్‌ఎస్‌ఆర్‌లు మరియు బూస్టర్ స్టేషన్ల వద్ద ఆన్లైన్ క్లోరినేటర్లు అమర్చారని, వేసవి కాలంలో ప్రయాణం చేసే ప్రజలకు త్రాగున్నీరు అందించేందుకు నగరంలో మొత్తం 81 చలివేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు.

ఎన్‌టిఆర్ కీర్తి పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా జనం మదిలో నిలిచిన నందమూరి తారక రామారావు తెలుగువారి గుండెల్లో 'అన్న'గానూ చెరిగిపోని స్థానం సంపాదించుకున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. తెలుగు జాతి గుండె చప్పుడు డాక్టర్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ సాంస్కృతిక పురస్కారోత్సవం -డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారాల ప్రధానం కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో శనివారం హోటల్ ఐలాపురంలో పాన్ ఇండియన్ సోషల్ కల్చరల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్‌తో పోటీపడి నటించడం వల్లే ఇతరులు సైతం తమ ఉనికిని చాటుకోగలిగారన్నారు. ఎన్టీఆర్ చిత్రాల ద్వారానే ఎందరో వెలుగు చూసి, ఆ తర్వాత చిత్రసీమలోనూ రాణించగలిగారు. ఎన్టీఆర్ చలనచిత్ర వైభవం భావితరాలకు సైతం స్ఫూర్తిదాయకమని వివరించారు. తెలుగు సినిమా పరిశ్రమ అభివద్ధి కోసం అహరహం శ్రమించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్ఆర్ఐ సెల్ కోఆర్డినేటర్, ఎపిఎన్ఆర్‌టిఎస్ మాజీ డైరెక్టర్ చప్పిడి రాజశేఖర్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సిఇఒ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ అభివఅద్ధి కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

ఎంపిహెచ్‌ఎలకు ప్రమోషన్ ఆర్డర్లు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంపిహెచ్ఎ (ఫిమేల్)లకు ప్రమోషన్ ఆర్డర్లు ఇవ్వాలని కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి (డిఎంఅండ్‌హెచ్‌ఒ)కు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఎంపిహెచ్ఎ (ఫిమేల్)ల ఉద్యోగోతన్నతుల కోసం ఏప్రిల్ 26న కౌన్సెలింగ్ నిర్వహించారని గుర్తుచేశారు. కౌన్సెలింగ్ రోజే ప్రమోషన్ పొందిన వారికి ఎక్కడ పని చేయాలో తెలియజేశారని పేర్కొన్నారు. కానీ అదే రోజున వారికి ఆర్డర్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. నేటికీ ఇంకా ఆర్డర్లు ఇవ్వకపోవటానికి కారణం ఏమిటనేది తెలియడంలేదని పేర్కొన్నారు. దీంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కావున వెంటనే వారికి ప్రమోషన్ ఆర్డర్డు ఇవ్వాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



కొచ్చిన్ కార్పొరేషన్‌ను సందర్శిస్తున్న విఎంసి కార్పొరేటర్లు

కొచ్చిన్లో విఎంసి కార్పొరేటర్ల బృందం

ప్రజాశక్తి-విజయవాడ

దక్షణాది రాష్ట్రాల స్టడీ టూర్‌లో భాగంగా విజయవాడ కార్పొరేటర్ల బృందం శనివారం కొచ్చి నగరపాలక సంస్థను సందర్శించి, అక్కడి పరిపాలనా పరిస్థితులను పరిశీలించింది. ముందుగా కోచ్చి మేయర్ అనిల్ కుమార్, కమీషనర్ షిబు, పలువురు నగరపాలక సంస్థ అధికారులు విఎంసి కార్పొరేటర్ల బృందానికి ఘన స్వాగతం పలికారు. కొచ్చినగర మేయర్ అనిల్ కుమార్ కార్పొరేషన్‌లోని పరిపాలన విధానం, ప్రజాప్రతినిధుల ఎంపిక తదితర అంశాల తో పాటుగా ప్రధానంగా నగరంలో కాలుష్యం తగ్గించుటకు చేపడుతున్న చర్యలు, ప్లాస్టిక్ నివారణకు అమలు చేస్తున్న ప్రణాళికలు, కార్పొరేషన్ పరిపాలన విధానం, మంచి నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వివిధ ప్రాజెక్ట్స్ అమలు, పార్కుల నిర్వహణ తదితర అంశాలను వివరించారు. కొచ్చిన్ కార్పొరేషన్ సెక్రటరీ షిబు, 11.5 ఎకరాల లో ఉన్న సుభాష్ పార్క్ విశిష్టతను వివరించారు. నగరంలో అతిపెద్ద పార్కని, పర్యావరణహితంగా పార్కు సుందరీకరించారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ తదితరాంశాలపై వివరించారు. తదుపరి మెనగాలోని సుభాష్ పార్క్ ను ఫీల్డ్ విజిట్ చేసి కార్పొరేటర్ల బందం పరిశీలించారు. టూర్ కోఆర్డినేటర్, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ విజయవాడ నగరంలో అమలు చేస్తున్న పలు వివిధ ప్రాజెక్ట్స్ లపై తయారు చేసిన లఘు చిత్రాన్ని ప్రదర్శించి వాటి అమలు విధానాన్ని వారికి వివరించారు. విజయవాడ డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, టూర్ కోఆర్డినేటర్, వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, పలువురు కార్పొరేటర్ల పాల్గొన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ

టెండరు - కం - బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.నెం.5-102034/2021-ఇ నెం.49786 తేది : **02-05-2025**

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ నందలి 2 షాపులను, బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి 10 షాపులను, గాంధీ పార్కు ఎదురుగా గల (4 వీలర్) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశము మరియు పార్కింగ్ ప్రదేశము, పద్మావతి ఘాట్ ఫుడ్‌కోర్టు వద్ద (ద్విచక్ర వాహనములకు మాత్రమే)లను టెండరు-కం- బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

షాపుల షెడ్యూలు వివరములు

ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ (ఐజిఎంసి స్టేడియం కాంప్లెక్స్) నందలి షాపులు : (2 షాపులు)

వ. నెం.	కేటగిరి	షాపు నెం.	ఒక్కొక్క షాపు విస్తీర్ణం చ.అ.లలో	ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్‌వాల్యూ గుడ్‌విల్ (షాపు ఒక్కింటికి) రూ.	ధరావత్తు (ఇఎండి) (ఒక్కింటికి) రూ.	నెలసరి అద్దె (ఒక్కింటికి) రూ.	షెడ్యూలు ఖరీదు+ జిఎస్‌టి ఒక్కింటికి రూ.	లీజుకాల పరిమితి
1	2	3	4	5	6	7	8	9
1.	షెడ్యూల్ తెగల వారికి	26 (ఎస్‌టి)	132	2,79,162/-	69,791/-	330/-	3,000+	3 సం॥లు
2.	షెడ్యూల్ కులాల వారికి	47 (ఎస్‌సి)	288	5,58,324/-	1,39,581/-	720/-	540 = 3,540	3 సం॥లు

బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపులు : (10 షాపులు)
యన్5-120862/2024- ఇ-నెం.75912

వ. నెం.	కేటగిరి	విస్తీర్ణం చ.అ.లలో (ఒక్కింటికి)	షాపు నెం.	ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్‌వాల్యూ గుడ్‌విల్ (షాపు ఒక్కింటికి) రూ.	ధరావత్తు (ఇఎండి) (ఒక్కింటికి) రూ.	నెలసరి అద్దె (ఒక్కింటికి) రూ.	షెడ్యూలు ఖరీదు+ జిఎస్‌టి ఒక్కింటికి రూ.	లీజుకాల పరిమితి
1	2	3	4	5	6	7	8	9
1.	షెడ్యూల్‌కులాల వారికి(SC)	78.0	27	1,02,384/-	25,596/-	195/-	3,000+	3 సం॥లు
2.	షెడ్యూల్‌తెగల వారికి(ST)	78.0	25	1,02,384/-	25,596/-	195/-	540 =	3 సం॥లు
3.	దివ్యాంగుల (PHC) వారికి	183.75	6	1,36,512/-	34,128/-	459/-	3,540	3 సం॥లు
4.	జనరల్ వారికి -7	183.75	9	1,36,512/-	34,128/-	3,792/-		3 సం॥లు
5.	షాపులు	183.75	13&14	1,29,600/-	32,400/-	3,600/-		3 సం॥లు
6.		78.0	29,30, 35&FF1	1,02,384/-	25,596/-	2,844/-		3 సం॥లు

పార్కింగ్ ప్రదేశముల షెడ్యూలు వివరములు :

వ.నెం.	పార్కింగ్ ప్రదేశము	పార్కింగ్ విస్తీర్ణం	లీజ్ అప్‌సెట్ వాల్యూ 1 సం॥ కాలమునకు నిర్ణయించిన మొత్తము రూ.	టెండరుదాఖలు చేయు సమయంలో చెల్లించవలసిన ధరావత్తు (ఇఎండి) మొత్తము (ఒక్కింటికి)రూ.	టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.	లీజుకాల పరిమితి (ఒక్కింటికి)
1.	గాంధీపార్కు ఎదురుగా గల (4 వీలర్) పార్కింగ్ ప్రదేశం & స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుకవైపు గల పార్కింగ్ ప్రదేశము (Rc.N2-110023/2024-E.No.89727)	6,835	48,46,817/-	12,11,704/-	2,000/-	ఒక సం॥ము
2.	పద్మావతి ఘాట్ ఫుడ్‌కోర్ట్ వద్ద పార్కింగ్ ప్రదేశము (ద్విచక్ర వాహనములకు మాత్రమే) (Rc.N2-112806/2021-E.No.49776)	5,475	3,34,800/-	83,700/-	2,000/-	ఒక సం॥ము

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాల వ్యవధి : ది.02-05-2025 నుండి ది.14-05-2025 వరకు
(ఉదయం 11-00 గం.ల నుండి సా. 4-00 గం.ల వరకు)
టెండరు దాఖలు చేయు సమయం : ది. 15-05-2025 ఉదయం 11-00 గం.ల నుండి
మధ్యాహ్నం 2-00 గం.ల వరకు
బహిరంగ వేలము నిర్వహించు సమయం : ది.15-05-2025 సా॥ 4-00 గం.లకు
టెండరు షెడ్యూల్ పొందుటకు, దాఖలు చేయు మరియు బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము :
ఎస్టేట్ సెక్షన్, సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయం ఆవరణ

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయం ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

గమనిక : టెండరు తేది, సమయం, ప్రదేశం మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

సం/- ఎస్టేట్ ఆఫీసర్

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ పుట్టగుట్ట సతీష్ గెస్ట్ హౌస్ సమీపంలో శుక్రవారం రాత్రి బైక్ ను కంటైనర్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏలూరు జిల్లా వంగాయిగూడెం చెందిన రామిశెట్టి కుసమ అరుణకుమారి (50) అక్కడిక్కడే దుర్మరణం చెందారు. విజయవాడ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మృతురాలు కుసమకుమారి విజయవాడ రామవరప్పాడు వద్ద తన బంధువుల ఇంట్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఇంటికి తన భర్తతో కలిసి బైక్ పై వంగాయిగూడెం వస్తుండుగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-గన్నవరం : రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం బాపులపాడు మండలం బొమ్ములూరు టోల్ గేట్ సమీపంలో రోడ్డు దాటుతున్న లారీ డ్రైవర్ ను ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తూర్పు గోదావరి జిల్లా తుని మోటుపోతుల శ్రీనివాసరావు (55) కాకినాడ నుంచి పెనుకొండ వెళ్తున్న సమయంలో బొమ్ములూరు వద్ద భోజనం చేసి రోడ్డు దాటుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్ ను చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్దార్థ ఆసుపత్రి తరలించారు. పిన్నమనేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా అభివద్ధికి నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆయన 2047 విజన్ ప్రణాళికల తయారీపై వివిధ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక అమలుకు జిల్లాలో క్షేత్రస్థాయి పరిస్థితులు, అవసరాలను పరిగణలోకి తీసుకొని నియోజకవర్గాల వారీగా ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల రూపురేఖలు మార్చే విధంగా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తతీయ రంగాలుగా గుర్తించిన వాటిపై ప్రత్యేక దష్టిపెట్టా లన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, ఇంచార్జ్ సిపిఓ పద్మజ, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్ పాల్గొన్నారు.

శ్యామ్ కిషోర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు : ఇటీవల కాలంలో పెరాలసిస్ స్ట్రోక్‌కి గురై చికిత్స పొంది ఇంటికి వచ్చిన అవనిగడ్డ ప్రముఖులు తోట శ్యామ్ కిషోర్ నాయుడుని మండల జనసేన నాయకులు శనివారం పరామర్శించారు. కోడూరు మండల జనసేన అధ్యక్షులు మర్రె గంగయ్య, కాగిత రామారావు, పూత బోయిన కరుణ్ కుమార్, సుబ్బారావు పాల్గొన్నారు.

స్కూటీలో నగదు చోరీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : హెూటల్లో టిఫిన్ తిని వచ్చేలోగా స్కూటీ డిక్కీలో ఉంచిన సొమ్ము చోరీ చేసిన సంఘటన శనివారం ఉయ్యూరు కూరగాయల మార్కెట్ రోడ్డులో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కాకానినగర్‌కు చెందిన ఎం.మణికంఠ బ్యాంకులో గోల్డ్ లోన్ తీర్చేందుకు రూ. 1.50లక్షలు స్కూటీ డిక్కీలో ఉంచి మార్కెట్ రోడ్డులో ఉన్న హెూటల్ ముందు స్కూటీ నిలిపి టిఫిన్ చేసేందుకు వెళ్లాడు. అనంతరం బ్యాంకు వద్దకు వెళ్లి డిక్కీ తెరచి చూడగా అందులో డబ్బులేకపోవడం వెను తిరిగి వచ్చి హెూటల్ వద్ద ఆరా తీసినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫి ర్యాదు చేశాడు. ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆప్రాంతంలో ఉన్న సీసీ కె మేరా పుటేజిలు చూడగా బైకుపై వచ్చిన ఇద్దరు యువకుల్లో ఒకరు స్కూటీ డిక్కీ తెరచి డబ్బు తీసినట్టు గమనించారు. కేసు నమోదుచేసి దొంగలకోసం గాలింపు చర్యలు చేపట్టారు.



కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే. బోడే ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఓపీ, మందుల వివరాలను నేరుగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రి చైర్‌పర్సన్ బోయిన రోహిణికుమారి, టీడీపీ నేత తుమ్మలపల్లి హరికృష్ణ పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని (బాలురు) ఉయ్యూరులోని పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరం నూతన, బ్యాక్ లాగ్ విద్యార్థులకు ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి,యం. ఫణి ధూర్జటి తెలిపారు. 3వ తరగతిలో 40 సీట్లు, 4 వ తరగతిలో 40 సీట్లు, 5 వ తరగతి లో 40 సీట్లు, 6వ తరగతి లో 29 సీట్లు, 7 వ తరగతిలో 26 సీట్లు, 8వ తరగతిలో 26 సీట్లు, 9వ తరగతిలో 17 సీట్లు ఉన్నాయన్నారు. పూర్తి వివరాలకు కె. కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ 9908839476/ 9391601861 ని సంప్రదించాలన్నారు.

కులగణన నిర్ణయం పట్ల హర్షం

ప్రజాశక్తి - గుడివాడ : కేంద్ర కేబినేట్‌లో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50సంవత్సరాలుగా బిసి సంఘాలు చేస్తున్న పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం జనగ ణనతో పాటు కులగ ణనకు ఆమోదం తెలిపింద న్నారు. నాయకులు బోయిన సోమ శేఖర్, ఎ.ఆదివిష్ణు, సయ్యద్, వెంకటకృ ష్ణారావు, శేషుబాబు, శ్రీని వాసరావు, గోవర్ధన రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ అన్యాయాలను ప్రశ్నిస్తాం : వైసిపి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడంలో మాజీమంత్రి కొడాలి నాని నాయకత్వంలో తామంతా సిద్ధంగా ఉన్నామని గుడివాడ పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని గొర్ల శ్రీను కార్యాలయంలో గుడివాడ నియోజకవర్గ వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన షేక్ షమ్మును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో గుడి వాడ నియోజక వర్గంలో వైసిపి తిరిగి పూర్వ వైభవం సాధిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలు అన్నిటిని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు షేక్ బాజీ, తాజుద్దీన్, షాకీర్, కరిముల్లాబేగ్, నూర్ పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డులు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం అర్బన్ నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను కార్యకర్త లకు శనివారం నియోజవర్గ ఇన్చార్జి, కష్ణాజిల్లా కో-ఆపరేటివ్ మార్కెంగ్స్ సొసైటీ అధ్యక్షులు బండి రామకష్ణ స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని క్రియాశీలక సభ్యత్వాలు చేర్పించిన వాలంటీర్లకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రతి నిధులు అందజేశారు. జనసేన పార్టీ కష్ణ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీ పట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు.



కార్డులు అందిస్తున్న దృశ్యం

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లా జడ్జి, మచిలీపట్నం వారి కోర్టులో
I.A. No. 369/2024 in I.A.No. 363/2019 in O.S. No. 62/2013

బిట్వీన్ :
పోతుల షపుల .... పిటీషనరు / వాది
మరియు
అనుమకొండ సీతామహాలక్ష్మి (డైడ్) వగైరా .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు :
5వ రెస్పాండెంటు : సామంతుల బాలకృష్ణారావు, S/o. (లేటు) వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
7వ రెస్పాండెంటు : గుర్రాల పుష్పావతి, W/o. (లేటు) రామచంద్రరావు, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
8వ రెస్పాండెంటు : దారపనేని స్వరాజ్యలక్ష్మి, W/o. సత్యనారాయణ, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
9వ రెస్పాండెంటు : దారపనేని లీలాకుమారి, W/o. రమేష్, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై అడ్రస్సులు గల 5,7,8,9వ రెస్పాండెంట్సు కు పై నెంబరులో నోటీసు అమలు నిమిత్తం ది. 17-6-2025నకు వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల 5,7,8,9 రెస్పాండెంట్సు ది. 17-6-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసు కొనవలయును. లేనియెడల ఎటువంటి అభ్యంతర ములు లేవని యెంచి మీ పరోక్షమందు తదుపరి గ్రంతములు జరుపబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
మచిలీపట్నం.
ది. 03-05-2025

జె.ఎం.ప్రసాద్ (జె.పి.)
పిటీషనరు/ వాది తరపున అడ్వకేటు
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లా జడ్జి, మచిలీపట్నం వారి కోర్టులో
I.A.No. 366/2024 in I.A. No. 363/2019 in O.S. No. 62/2013

బిట్వీన్ :
పోతుల షపుల .... పిటీషనరు / వాది
మరియు
అనుమకొండ సీతా మహాలక్ష్మి (డైడ్) వగైరా .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు, 4వ రెస్పాండెంటు :
మేరువ వెంకట నాగలక్ష్మి, W/o. కృష్ణ, డోర్ నెం. 41-8/1-21, నిమ్మలవారివీధి, కృష్ణలంక, విజయవాడ అర్బన్.

పై అడ్రస్సుగల 4వ రెస్పాండెంటుకు పై నెంబరులో నోటీసు అమలు నిమిత్తం ది. 17-6-2025నకు వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల 4వ రెస్పాండెంటు ది. 17-6-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసు కొనవలయును. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని యెంచి మీ పరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
మచిలీపట్నం.
ది. 03-05-2025

జె.ఎం.ప్రసాద్ (జె.పి.)
పిటీషనరు/ వాది తరపున అడ్వకేటు
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లా జడ్జి, మచిలీపట్నం వారి కోర్టులో
I.A. No. 367/2024 in I.A.No. 363/2019 in O.S. No. 62/2013

బిట్వీన్ :
పోతుల షపుల .... పిటీషనరు / వాది
మరియు
అనుమకొండ సీతామహాలక్ష్మి (డైడ్) వగైరా .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు :
5వ రెస్పాండెంటు : సామంతుల బాలకృష్ణారావు, S/o. (లేటు) వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
7వ రెస్పాండెంటు : గుర్రాల పుష్పావతి, W/o. (లేటు) రామచంద్రరావు, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
8వ రెస్పాండెంటు : దారపనేని స్వరాజ్యలక్ష్మి, W/o. సత్యనారాయణ, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
9వ రెస్పాండెంటు : దారపనేని లీలాకుమారి, W/o. రమేష్, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై అడ్రస్సులు గల 5,7,8,9వ రెస్పాండెంట్సు కు పై నెంబరులో నోటీసు అమలు నిమిత్తం ది. 17-6-2025నకు వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల 5,7,8,9 రెస్పాండెంట్సు ది. 17-6-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసు కొనవలయును. లేనియెడల ఎటువంటి అభ్యంతర ములు లేవని యెంచి మీ పరోక్షమందు తదుపరి గ్రంతములు జరుపబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
మచిలీపట్నం.
ది. 03-05-2025

జె.ఎం.ప్రసాద్ (జె.పి.)
పిటీషనరు/ వాది తరపున అడ్వకేటు
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లా జడ్జి, మచిలీపట్నం వారి కోర్టులో
I.A. No. 368/2024 in I.A.No. 363/2019 in O.S. No. 62/2013

బిట్వీన్ :
పోతుల షపుల .... పిటీషనరు / వాది
మరియు
అనుమకొండ సీతామహాలక్ష్మి (డైడ్) వగైరా .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు :
5వ రెస్పాండెంటు : సామంతుల బాలకృష్ణారావు, S/o. (లేటు) వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
7వ రెస్పాండెంటు : గుర్రాల పుష్పావతి, W/o. (లేటు) రామచంద్రరావు, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
8వ రెస్పాండెంటు : దారపనేని స్వరాజ్యలక్ష్మి, W/o. సత్యనారాయణ, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
9వ రెస్పాండెంటు : దారపనేని లీలాకుమారి, W/o. రమేష్, D/o. సామంతుల వెంకట్రామయ్య, C/o. సామంతుల రామలింగేశ్వరరావు, డోర్ నెం. 1/438-5, ఖాలేఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై అడ్రస్సులు గల 5,7,8,9వ రెస్పాండెంట్సు కు పై నెంబరులో నోటీసు అమలు నిమిత్తం ది. 17-6-2025నకు వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల 5,7,8,9 రెస్పాండెంట్సు ది. 17-6-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసు కొనవలయును. లేనియెడల ఎటువంటి అభ్యంతర ములు లేవని యెంచి మీ పరోక్షమందు తదుపరి గ్రంతములు జరుపబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
మచిలీపట్నం.
ది. 03-05-2025

జె.ఎం.ప్రసాద్ (జె.పి.)
పిటీషనరు/ వాది తరపున అడ్వకేటు
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లా జడ్జి, మచిలీపట్నం వారి కోర్టులో
I.A.No. 364/2024 in I.A. No. 363/2019 in O.S. No. 62/2013

బిట్వీన్ :
పోతుల షపుల .... పిటీషనరు / వాది
మరియు
అనుమకొండ సీతా మహాలక్ష్మి (డైడ్) వగైరా .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు, 4వ రెస్పాండెంటు :
మేరువ వెంకట నాగలక్ష్మి, W/o. కృష్ణ, డోర్ నెం. 41-8/1-21, నిమ్మలవారివీధి, కృష్ణలంక, విజయవాడ అర్బన్.

పై అడ్రస్సుగల 4వ రెస్పాండెంటుకు పై నెంబరులో నోటీసు అమలు నిమిత్తం ది. 17-6-2025నకు వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల 4వ రెస్పాండెంటు ది. 17-6-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసు కొనవలయును. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని యెంచి మీ పరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
మచిలీపట్నం.
ది. 03-05-2025

జె.ఎం.ప్రసాద్ (జె.పి.)
పిటీషనరు/ వాది తరపున అడ్వకేటు
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లా జడ్జి, మచిలీపట్నం వారి కోర్టులో
I.A.No. 365/2024 in I.A. No. 363/2019 in O.S. No. 62/2013

బిట్వీన్ :
పోతుల షపుల .... పిటీషనరు / వాది
మరియు
అనుమకొండ సీతా మహాలక్ష్మి (డైడ్) వగైరా .... రెస్పాండెంట్సు / ప్రతివాదులు

టు, 4వ రెస్పాండెంటు :
మేరువ వెంకట నాగలక్ష్మి, W/o. కృష్ణ, డోర్ నెం. 41-8/1-21, నిమ్మలవారివీధి, కృష్ణలంక, విజయవాడ అర్బన్.

పై అడ్రస్సుగల 4వ రెస్పాండెంటుకు పై నెంబరులో నోటీసు అమలు నిమిత్తం ది. 17-6-2025నకు వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల 4వ రెస్పాండెంటు ది. 17-6-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసు కొనవలయును. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని యెంచి మీ పరోక్షమందు తదుపరి గ్రంథములు జరుపబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
మచిలీపట్నం.
ది. 03-05-2025

జె.ఎం.ప్రసాద్ (జె.పి.)
పిటీషనరు/ వాది తరపున అడ్వకేటు
మచిలీపట్నం.



మాట్లాడుతున్న కృష్ణ శివ ప్రసాద్, హాజరైన ప్రతినిధులు

ఎఐతో బోధనా నైపుణ్యం పెరుగుదల

ప్రజాశక్తి - భవానీపురం : ఆర్టిఫిషియల్ (ఎఐ) ఆధారిత బోధన, పరిశోధన ద్వారా అధ్యాపకుల్లో బోధన నైపుణ్యాల పెంపుదల సాధ్యమవుతుందని, విద్యార్థులకు అభ్యసన పట్ల ఆసక్తి, ఉత్సాహం పెరుగుతాయని ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.కృష్ణ శివ ప్రసాద్ అన్నారు. కెబిఎన్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ విభాగం ఆధ్వర్యాన శనివారం అధ్యాపక నైపుణ్యాభివృద్ధి (ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం) జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివప్రసాద్ మాట్లాడుతూ అధ్యాపకులు స్మార్ట్ కంటెంట్ తయారుచేయడానికి అనేక ఎఐ టూల్స్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మూల్యాంకనం, గ్రేడింగ్ తదితర వ్యవస్థాగతమైన పనులు ఎంతో తేలికగా నిర్వహించవచ్చన్నారు. విద్యారంగంలో తీసుకువస్తున్న మార్పులు, విద్యాబోధనలో ఎఐ పాత్ర వివరించారు. పరిశోధనలో వేగవంతమైన సమాచార విశ్లేషణకు ఏఐ టూల్స్ ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఆధునిక ఏ1 టూల్స్ వాడకాన్ని ప్రాక్టికల్ డెమోల ద్వారా చూపించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అధ్యాపకులు మారుతున్న సాంకేతిక విధానాలు, విద్యారంగ సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని తమ బోధన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, ఐక్యుఎసి కోఆర్డినేటర్ షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి ఘాట్ రోడ్ మూసివేత

ప్రజాశక్తి - వన్టౌన్ : ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ మరమ్మతు పనుల, కొండ చరియలకు మెష్ తదితర పనుల నిమిత్తం మే 6,7,8 తేదీల్లో ఘాట్ రోడ్ పూర్తిగా మూసివేసేందుకు నిర్ణయించినట్లు ఆలయ అధికారులు శనివారం ప్రకటనలో తెలిపారు. శ్రీ కనకదుర్గానగర్ మార్గం నుండి యాత్రికులు దేవస్థానానికి చేరుకోవాలి. హైదరాబాద్ నుండి వచ్చే యాత్రికులు పున్నమి ఘాట్లో తమ వాహనాలు పార్క్ చేసుకుని అక్కడ నుండి దేవస్థానం ఏర్పాటు చేస్తున్న ఉచిత బస్ ద్వారా దేవస్థానానికి చేరుకోవచ్చని, విశాఖపట్నం, చెన్నయ్ తదితర ప్రాంతాల నుండి వన్టౌన్ వైపు వచ్చే యాత్రికులు సీతమ్మ వారి పాదాలు వద్ద ఉన్న హోల్డింగ్ ఏరియాలో తమ వాహనాలు పార్క్ చేసుకొని దేవస్థానం ఏర్పాటు చేసే ఉచిత బస్ ద్వారా దేవస్థానానికి చేరుకోవాలని ఆలయ ఇఒ కె.రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ మూడు రోజులు పార్కింగ్ ప్రదేశాలు నుండి దేవస్థానానికి ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేసామని, యాత్రికులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

శ్రీవాహిణి కళాశాల విద్యార్థుల పర్యటన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి కళాశాలలో బిసిఎ, బిబిఎ, ఎంబిఎ విద్యార్థులు శనివారం గుంటూరు జిల్లా ఆత్మకూరులో ఉన్న కోకో కోలా కంపెనీకి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. విద్యార్థులు కంపెనీలోని ప్రొడక్షన్ ప్రాసెస్, క్వాలిటీ కంట్రోల్, సప్లై చైన్ మేనేజ్మెంట్, మార్కెటింగ్ వ్యూహాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకుని విలువైన జ్ఞానం పొందారని ఆయన వివరించారు.



ఈ పర్యటన విద్యార్థుల భవిష్యత్కు, వృత్తి జీవితానికి గట్టి పునాదులు వేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులను పరిశ్రమలకు పర్యటనకు తీసుకెళ్ళడం ద్వారా విద్యార్థుల పరిశ్రమలో అవగాహన పెరగడం, అనువర్తిత విద్యను పొందడం జరుగుతుందని ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ మద్దాల పాపారావు తెలిపారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులు తమ సిద్ధాంత జ్ఞానాన్ని ప్రాక్టికల్ పరిజ్ఞానంతో మిళితం చేసుకోవడానికి అవకాశముందని, ఇలాంటి పర్యటనలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ పర్యటనలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దని సంతకాల సేకరణ

ప్రజాశక్తి - వన్టౌన్ : విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు వద్దని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సంతకాల సేకరణ నిర్వహించారు. 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నగరంలో ఇంటింటికీ వెళ్లి లక్షలాది సంతకాలు సేకరించి 7న గుణదల విద్యుత్ సౌధా వద్ద ప్రజాభేరి ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. మహంతిపురం ఖాదర్ సెంటర్ నుండి ఇంటింటికి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని, డోర్ స్టిక్కర్లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలో భాగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని దానిలో భాగంగానే మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తుందని తెలిపారు. 2022 - 2023లో వాడిన కరెంటుకు ఇప్పుడు సర్దుబాటు, ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో కరెంట్ బిల్లులో వేసి వసూళ్లుచేయటం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి కార్పొరేటర్ సత్యబాబు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి, ఇవి.నారాయణ, కె.సూరిబాబు, పి.రాజు, ఎం.కొండ రెడ్డి, ఎస్కె.చినబాబు, జి.బాల దుర్గారావు, ఎ.శ్రీనివాస్, బాబు ఖాన్, జి.సుబ్బారెడ్డి, ఎండి వజీర్, ఎన్.గురప్ప తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ : 60వ డివిజన్ వాంబే కాలనీ జంధ్యాల దక్షిణామూర్తి స్కూల్ వద్ద సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు ఎస్కె పీరుసాహెబ్, స్థానిక సిపిఎం నాయకులు ఆర్.శ్యామ్, బి.రజిని, వై.సూరప్పుడు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



వన్టౌన్లో సంతకాలు సేకరిస్తున్న బాబూరావు, సత్యబాబు, ఆదిలక్ష్మి, తదితరులు



60వ డివిజన్లో సంతకాల సేకరణ

అమ్రిత సాయిలో క్యాంపస్ ప్లేస్మెంట్స్

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చెన్నైకు చెందిన టివిఎస్ బ్రేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలిపారు. కంపెనీ హెచ్ఆర్.ప్రతినిధులు కళాశాల పాలిటెక్నిక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శనివారం ప్రాంగణం ఎంపికలు నిర్వహించారు. అందులో భాగంగా రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులను కంపెనీ తరుపున ఆపరేటర్ ట్రైనీగా 2.45 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక చేసి వారికి నియామక ఉత్తర్వులు అందచేశారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ మోహన్రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.చిరంజీవి పాలిటెక్నిక్ ఇన్చార్జి భాను మూర్తి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు

కుసుమ ధర్మన్న జయంతి సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కంచికచర్ల : జాతీయోద్యమకారులు, తొలి దళిత కవి, వక్త, జయభేరి పత్రిక సంపాదకులు వైద్య విద్వాన్, 'కుసుమ ధర్మన్న 'జయంతి సభ డా.అంబేద్కర్ భవన్ పాలకొల్లులో జరుగుతుందని, వివిధ రంగాల్లో కృషి చేస్తున్నవారికి కుసుమ ధర్మన్న జాతీయ స్థాయి పురస్కారాలతో పాటు సభలో కవి సమ్మేళనం, 'జముక పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి, అంబేద్కరిస్ట్, చిలకోటి కూర్మయ్య, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్, మోకా ఆనంద సాగర్, కాలజ్ఞానం సంపాదకులు పేరూరి మురళీకుమార్, కవి గూటం స్వామి, బి.వి.బి.సత్యనారాయణ, కూరాటీ భీమాంకర్, అనువాదకురాలు ఆలీయ షర్ఫియా, తదితరులు పాల్గొంటున్నారని నిర్వాహకులు కవి, రచయిత, తంగిరాల సోని ఒక ప్రకటనలో తెలిపారు.

హెల్మెట్పై అవగాహన

ప్రజాశక్తి - వన్టౌన్ : విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వెస్ట్ ఏసీపి దుర్గ రావు పర్యవేక్షణలో టూ టౌన్ సిఐ కొండల రావు హెల్మెట్ లేని వాళ్లకి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ గురించి తెలిపారు.



బ్యాంకు అభివృద్ధితోపాటు ఖాతాదారులకు సేవలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్యాంకు అభివృద్ధితో పాటు ఖాతాదారులకు మంచి సేవలను అందించాలని పలువురు వక్తలు అన్నారు. ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎపిఅండ్టి ఎస్.యూనిట్ జనరల్ బాడీ సమావేశం నగరంలోని ఎ కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎఫ్జిఎంఒ ఫీల్డ్ జనరల్ మేనేజర్ టి.ప్రాణేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో కలిపి ఇండియా బ్యాంక్కు 1730 మంది అధికారులు కలిగిన బలమైన ఆఫీసర్స్ అసోసియేషన్ అని అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ చేసిన పలు కార్యక్రమాలు గురించి తెలిపారు. అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఒసి జనరల్ సెక్రటరీ జి.డి.నదాఫ్, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.సతీష్ చంద్ర కుమార్, జోనల్ మేనేజర్ ఎం.రాజేష్ పలు జోనల్ శాఖల మేనేజర్లు, బ్యాంకు అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

మాన్యం స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని నిషేధంలో ఉన్న మాన్యం ఇళ్ల స్థలాలకు, భూములకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు, కార్యకర్తలు శనివారం ప్రజల చేత సంతకాలు సేకరణ చేపట్టారు. అశోక్ నగర్, శాంతినగర్, సుగాలి కాలనీ ప్రాంతాల్లో గతంలో రిజిస్ట్రేషన్ కలిగి ఉండి మాన్యం భూములను చెప్పి ప్రభుత్వం విధించిన నిషేధంతో రిజిస్ట్రేన్ చేసుకునే అవకాశం లేని ఇళ్లకు వెళ్లి సంతకాలు సేకరణ చేపట్టి ఇదే విషయంపై సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగనున్న ధర్నాను తరలి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎ.రవి, పంతంగి శ్రీనివాసరావు కాగిత రాము, కార్యకర్తల తుపాకుల కృష్ణ, యలగందుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో తుఫాన్ కాలనీకి చెందిన చింతల భూపతి, మోడల్ కాలనీకి చెందిన బాలతొట్టి గోపాలకృష్ణకు కాలికి ప్యాచ్ అయ్యి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరావు వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ఎంపీపీల సంఘల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు డేరంగుల శ్రీనివాసరావు, గుడిమెట్ల శంకర్, పెనుగంచిప్రోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లబోతుల వెంకటేష్, తదితరులు పరామర్శించారు.

సబ్ జైలు నుండి ఇద్దరు విడుదల

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానంలో మార్చి నెలలో తిరుణాల సందర్భంగా వైసిపి, అధికార పార్టీ మధ్య జరిగిన వివాదం తెలిసిందే. ఈ ఘర్షణలో 16 మంది వైసిపి కార్యకర్తలపై పెనుగంచిప్రోలు పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్కు పంపించారు. దానిలో భాగంగా ఇద్దరు శనివారం మచిలీ పట్నం సబ్ జైల్ నుంచి బెయిల్పై విడుదలైన తూము గోపి, ఈటూరి వెంకటేష్ని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి పెనుగంచిప్రోలు వారి ఇంటికెళ్లి పరామర్శించారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ వారి ఆదేశానుసారం వేసవి శిక్షణ తరగతులు పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో 5వ రోజు శనివారం ఉదయం 8 గంటల నుండి విద్యార్థులచే దేశ నాయకులు జీవిత చరిత్ర పుస్తకాలు చదివించి గ్రంథ పాలకులు ప్రభ విద్యార్థులకు తెలిసిన స్వతంత్రం కోసం పోరాడిన నాయకుల గురించి అడిగి వారితో చెప్పించి స్వతంత్ర ఉద్యమకారులులు భగత్ సింగ్ గురించి వారికి తెలిపారు. తదుపరి ఆంగ్ల ఉపాధ్యాయులు వినోద్ బాబు చే స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్.దాస్ మ్యాథమెటిక్స్ పజిల్స్, స్క్వేర్స్, క్యూబ్స్ చెప్పటం జరిగింది చివరిగా ఉపాధ్యాయులు టి.ప్రసాద్ బాబు ఎక్సర్సైజెస్ విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జె శ్యామల, ఎ రమేష్, రాము పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలు : మంత్రి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : మంగినపూడి బీచ్ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మంత్రి నగరంలోని రహదారులు భవనాల అతిథి గహంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టరు ఫరీన్ జైద్ తో కలిసి మంగినపూడి బీచ్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమావేశమై వారికి దిశా నిర్దేశం చేశారు. రేఖా చిత్రపటాన్ని పరిశీలించి ప్రదర్శనశాలలు ఫుడ్ కోర్టులు పార్కింగ్ జల క్రీడలు వైద్య శిబిరాలు పిల్లల వినోద క్రీడలు నిర్వహించే స్థలాల కేటాయింపు పై చర్చించారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ నుండి 17వ తేదీ వరకు తాత్కాలికంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించాలని నిర్ణయించా మన్నారు. రాష్ట్రంలోనే చాలా విశాలమైన బీచ్ ఫ్రంట్ కలిగిన ప్రాంతం మంగినపూడి బీచ్ అన్నారు. ఇదివరకు తాము 2018 సంవత్సరంలో మంగినపూడి బీచ్ ఉత్సవాలను గొప్పగా నిర్వహించామనీ,ఆనాడు లక్షలాది మంది ప్రజలు ఉత్సవాలలో పాల్గొన్నా రన్నారు. భారత ప్రభుత్వం కూడా జాతీయ క్రీడలైన కయా కింగ్, బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహించుటకు సమ్మతం తెలిపిందన్నారు. రాష్ట్ర సంస్కతి, సంప్రదాయాలు ఆహారపు అలవాట్లతో బీచ్ ఉత్సవాలను ఎంతో మధురమైన అనుభూతుల నిలిచిపోయే విధంగా నిర్వహిస్తామన్నారు. జల క్రీడలు, సాహస క్రీడలు అద్భుతంగా నిర్వహిం చేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. లక్షలాదిమంది ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు వస్తున్న దష్ట్యా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలని అధికారులకు సూచించామన్నారు. సమావేశం లో , డీసీఎంఎస్ చైర్మన్ , బండి రామకష్ణ , మెప్మా పిడి సాయి బాబు ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

వెబ్‌డెవలప్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ నెలకొల్పిన స్కిల్ హబ్‌లో వెబ్ డెవలపర్ కోర్స్‌లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్న ట్లు నిర్వాహకులు సుజిత్ తెలిపారు. మే 13 నుంచి శిక్షణ ప్రారంభం అవుతుం దన్నారు. ఇది మూడు నెలలు కొనసాగుతుందన్నారు. ఈ కోర్సుకు కేవలం ఇంటర్,డిగ్రీ, డిప్లొమా పాసైన లేదా తప్పినా అర్హులే అన్నారు.16 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు అర్హులన్నారు. ఈ కోర్సు శిక్షణ పూర్తిగా ఉచితం అని, శిక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కోర్సు గుర్తింపు సర్టిఫికెట్ తో పాటు ఉపాధి అవకాశలు కల్పిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ కు ఆధార్ జిరాక్స్ కాపీ, ఒక ఫోటో కావాలన్నారు.కోర్సు నేర్చుకోవాలని అసక్తి గల నిరుద్యోగ యువత పైన తెలిపిన జిరాక్స్ కాపీలు మరియు ఒక ఫోటో తో సదరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో గల స్కిల్ హబ్ ను సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 9494005725 నెంబర్లను సంప్రదిం చాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశాల వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మె చేపడతామని ఆశా కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి ధనశ్రీ మాట్లాడుతూ ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26, వేలు ఇవ్వాలని ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆశలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ లతో జరిగిన ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీల భర్తీకి ప్రభుత్వం వెంటనే నియమాకాలు చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్లతో ఈనెల 20వ తారీకున దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. గత 20 సంవ త్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం వీరి సేవలు గుర్తించటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సేవలను గుర్తించి ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు కుమారి. స్వరూప రాణి. మచిలీపట్నం సంఘం అధ్యక్షులు కిరణ్మయి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం సిహెచ్ జయరావు ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్‌రాజా

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్స్-2025 పురస్కరించుకొని మొవ్వ శ్రీ వేణుగోపాల పిఎసిఎస్‌లో శనివారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ వితరణ కార్యక్రమం గాంధీచౌక్ సెంటర్‌లో చలివేంద్రం వద్ద నిర్వహించారు. 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. అదేవిధంగా వెంకటేశ్వర థియేటర్ సెంటర్ నందు గల చలివేంద్రంలోనూ మజ్జిగ పంపిణీ చేశారు. దాతలు కాజా ఇందిరా దేవి జ్ఞాపకార్థం శ్రీ కాజ సోమశేఖర రావు, బెజవాడ ప్రసన్నాంజనేయులు, నాగ కష్ణవేణి దంపతులు, పొందూరు సాంబశివరావు జ్ఞాపకార్థం కుమారుడు కోటి రత్న అంజన్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగిందని సేవా సంస్థ అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ... వారి అభ్యున్నతికి కషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండలంలో విన్నకోట మీడియం డ్రెన్ లో రూ.32లక్షలతో జరుగుతున్న పూడికతీత పనులను రైతులు, కూటమినేతలతో కలిసివెనిగండ్ల రాము శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పూడిక పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ కూరాడ, విన్నకోట మీడియం డ్రైనేజీలో జరుగుతున్న పూడికతీత పనుల వల్ల 9 కిలోమీటర్ల విస్తీర్ణంలోనీ ఆయికట్టుకు అనేక సమస్యలు తొలగిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, డ్రైనేజ్ ఏఈ భోగేంద్ర ప్రసాద్ ,కూటమి నాయకులు నరేంద్ర, బొర్రా ప్రసాద్, పాల్గొన్నారు.



కొండలమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ. రూ.20.63 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలం లోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను లెక్కింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మచిలీపట్నం తనిఖీ అధికారి కగ్గా శ్రీనివాసరావు, అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 43 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.18,91,972 మరియు చిల్లర ద్వారా రూ.1,71,832 వెరసి మొత్తం రూ.20, 63,804 లు వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఇండియన్ బ్యాంకు సిబ్బంది, సేవా సమితి వారు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



నీట్ విద్యార్థుల కోసం సమాచార కేంద్రాలు

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షల నిర్వహణ కేంద్రాల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పరీక్షల సమన్వయకర్త కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలిపారు. ఈ నెల 4 వ తేదీ ఆదివారం జిల్లాలో జరగనున్న నీట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఏమైనా సమా చారం కావాలంటే తెలుసుకునేందుకు మూడు పరీక్ష కేంద్రాల్లో కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నా వివరాలు తెలుసుకోవాలన్న కష్ణా విశ్వవిద్యాలయంలో పరీక్షా కేంద్రానికి ప్రొఫెసర్ ఉష 94401 36369, సెయింట్ జాన్ హై స్కూల్ గన్నవరం పరీక్షా కేంద్రానికి వి ఎస్ అన్నే మ్యాత్యు 94418 87530, కేంద్రీయ విద్యాలయం పరీక్షా కేంద్రానికి పీజీటీ జె సత్యనారాయణ 94013 61809 సెల్ ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

వేసవి శిక్షణా శిబిరాల ఏర్పాటు అభినందనీయం : డిఆర్ఓ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : క్రమశిక్షణ సంస్కా రంతో కూడిన విద్యను నేటి తరం విద్యార్థులు అవలంభించి జీవితంలో ఎదగాలని డిఆర్ఓ కె చంద్రశేఖర్ పేర్కొన్నారు. సహాయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత కరాటే, డాన్స్, యోగ వేసవి శిబిరాన్ని చంద్రశేఖర రావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ తోట ఏసుపాదం శనివారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ వేసవి పురస్కరించుకుని విద్యార్థులకు ఉచితంగా ముఖ్యమైన యోగా, కరాటే డాన్స్ వంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల్లో ఉన్న ప్రతిభ పాటవాలను గుర్తించాలని ఆయన సూచించారు. సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష, సహాయ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్, కోన నాగార్జున పాల్గొన్నారు.

ఆధార్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : జిల్లాలో 26 సచివాలయాలకు 17 రకాల పరికరాలతో కూడిన 26 ఆధార్ కిట్స్‌ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీశనివారం కలక్టర్ ఛాంబర్ లో డిజిటల్ అసిస్టెంట్లకు అందజేశారు. అదేవిధంగా జిల్లాలో 508 సచివాలయాలకు స్టాండ్స్‌ను సచివాలయం సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ రవికాంత్ పాల్గొన్నారు.

డిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకం





ప్రజాశక్తి-అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గొల్లు కష్ణ అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్ మూర్తి సూచనల మేరకు నాగాయలంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమా శ్రీనివాసును జిల్లా ఉపాధ్యక్షులుగా అవనిగడ్డ కు చెందిన మైనార్టీ నాయకులు ఎస్కే గౌస్ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. భీమా శ్రీనివాస్ షేక్ గౌస్‌లు శనివారం మాట్లాడుతూ తమకు ఈ పదవులు దక్కేందుకు కషి చేసిన షర్మిల, గొల్లు కష్ణ, అందే శ్రీరామ్‌మూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల దాహార్తి తీర్చటమే లక్ష్యం

విజయవాడ : వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చటమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎల్ఐసి ఉద్యోగి రాసంశెట్టి నందకిశోర్ అన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను విజయ వాడలోని గవర్నరు పేట, గాంధీనగర్, సత్య నారాయణపురం, కృష్ణలంక, పటమట, వన్‌టౌన్ తదితర ప్రాంతాల్లో 500 మజ్జిగ ప్యాకెట్లను ట్రస్ట్ ప్రతినిధులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాసంశెట్టి నందకిశోర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా విజయవాడలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక, సేవా కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలను దాతలసహాయ సహకారాలతో చేయబోతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు. సమాజంలో పేదలకు తమవంతుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నందకిశోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ప్రవాస భారతీయులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి అన్నారు. ఆలమూరు చంద్రశేఖర్ సౌజన్యంతో ఆలమూరు అంబికా బోసు బాబు, కస్తూరి దంపతుల జ్ఞాపకార్థం స్థానిక ఎల్ హెచ్ ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐ నీడ్స్ పుల్లారెడ్డి, మల్లికార్జునరావు, మనోహర్, నారాయణరెడ్డి, గంగాధరరావు, శివ, భాష, భవ్య తదితరులు పాల్గొన్నారు.

గణితంలో మెళకువలు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 5వ రోజు శనివారం విద్యార్థులకు గణితంలో మెళకువలు, ప్రత్యేకతల గురించి ఉపాధ్యాయులు వరప్రసాద్ వివరించారు. అనంతరం విద్యార్థులచే జంలింగ్ పజిల్స్, చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.



సభ్యత్వ కిట్లు అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో పార్టీ సభ్యత్వం కట్టిన జన సైనికులకు, వీర మహిళలకు, పార్టీ సానుభూతి పరులకు సభ్యత్వ కిట్లు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల గాంధీ అందించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ జనసేన ఆవిర్భావం నుంచి కార్యకర్తల పార్టీ అన్నారు. ఎన్ని సంక్షోభాలు ఎదురైనా పార్టీకి అండగా కార్యకర్తలు నిలబడి పార్టీని నిలబెట్టుకున్న పార్టీ జనసేన అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన జన సైనికుడు మధుసూదనరావు పహల్గామ్‌లో తీవ్రవాదుల దాడిలో మరణించిన విషయం తెలుసుకుని వెంటనే కుటుంబాన్ని ఓదార్చి వారికి పార్టీ తరపున రూ.50లక్షలు పరిహారాన్ని పార్టీ నుండి అందజేశారన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కొండపల్లి మునిసిపల్ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు,ఎర్రంశెట్టి నాని, కౌన్సిలర్ అభ్యర్థులు అశోక్ బాబీ, రామాంజి, వీర మహిళలు, క్రియశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో శుక్రవారం ఈదురుగాలులతో శాంతినగర్‌కు చెందిన పోతురాజు సుబ్బారావు ఇంటిపై చెట్టు కూలిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఆ చెట్టు ఇంటిమీద పడి ఇంట్లో ఉన్న సుబ్బారావు చేతికి గాయమైన విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య బాధితుడిని శనివారం పరామర్శించారు. ఇంటికి వెళ్లి పరిశీలించి వారికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకష్ణ, కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరావు, పేరం సైదేశ్వరరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గాలివానకు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

మండలంలోని త్రిపురవరం గ్రామంలోని శుక్రవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో వచ్చిన పెనుగాలి, వాన కారణంతో గ్రామంలో బాణవత్ శంకర్, బాణవత్ నాగు ఇల్లు పైకప్పు లేచిపోయాయి. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించి, గ్రామంలో పర్యటించి, గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రజలతో చర్చించారు.

విమానాశ్రయానికి పుచ్చలపల్లి సుందరయ్య పేరు పెట్టాలి

ప్రముఖ న్యాయవాది వల్లభనేని నాగ పవన్ కుమార్ (నాని)



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గన్నవరంలోని విజయవాడ విమానాశ్రయానికి మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య పేరు పెట్టాలని ఇబ్రహీంపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది వల్లభనేని నాగ పవన్ కుమార్ (నాని) కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదన పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. అదేవిధంగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య స్వాతంత్ర్య సమరయోధులుగా దేశం కోసం పోరాడిన యోధులుగా, మొదటి తరం రాజకీయలలో ఎంతో నీతి వంతమైన రాజకీయాలతో ప్రజల మనసులలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న నాయకుడిగా అందరికీ సుపరిచితం అన్నారు. సైకిల్ పైన పార్లమెంట్ కు వెళ్లిన నిరాడంబరుడుగా నేటి రాజకీయ నాయకులకు విలువలతో కూడిన రాజకీయాన్ని పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆయనకు తల్లిదండ్రులు సుందర రామిరెడ్డిగా నామకరణం చేయగా, ఆయన మాత్రం తన పేరులో ఉన్న కులాన్ని తొలగించుకుని సుందరయ్యగా పేరు మార్చుకున్నారని తెలిపారు. రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : 20న జరగనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటి కళ్యాణ్ ఉపాధి కార్మికులకు పిలుపునిచ్చారు. ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కళ్యాణ్ మాట్లాడుతూ మన వ్యవసాయంలో అత్యంత ముఖ్యమైన ఆహార ధాన్యాల ఉత్పత్తిపై కంపెనీల కన్నుపడిందని, 33 కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని విధ్వంసం చేసి విదేశాలకు ఎగుమతి ఆధారిత పంటలకు అమెరికా వత్తిడికి మోడీ ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయిందని ఆరోపించారు. అందుకోసం రైతుపై భారాలు మోపి రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ, పట్టణ పేదలు ఇప్పటి ఉపాధికి నోచ కోక వలసల బారిన పడుతున్నారని కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యా ప్తంగా మే 20 న జరిగే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలు, గ్రామీణ శ్రామికులు సమ్మెలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎ.కొండూరు మండల కార్యదర్శి పి.ఆనందరావు, ఉపాధి హామీ మేట్లు జి.జ్యోతి, ఆర్. జ్యోతి, వెంకటేశ్వరమ్మ, గుండాల వెంకటరత్నం, గండే పల్లి నారాయణ, కూలీలు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించి ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న కళ్యాణ్

ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణం ప్రారంభం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, విగ్రహ కోర్ కమిటీ సభ్యులతో కలిసి గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం రాత్రి విజయవాడ రోడ్‌లోని దుర్గాపురం, తొర్రకుంటపాలెం జంక్షన్ వద్ద ఛత్రపతి శివాజీ చౌక్ లో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం లక్ష్మీ నరసింహ శాస్త్రి మాట్లాడుతూ పట్టణంలోకి విచ్చేసేవారికి మొట్టమొదటిగా హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఉండేలా ఏర్పాటు చేస్తున్న కోర్ కమిటీ విగ్రహం కమిటీ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, శివాజీ యువసేన, అభిమానులు పాల్గొన్నారు.

వీరులపాడు ఎంపిడిఒగా రాజు



ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు మండలం ఎం పిడిఒ కార్యాలయంలో సూపరింటెంట్‌గా పనిచేస్తున్న బి.రాజు ఎంపిడిఒగా నియమితులయ్యారు.

బాల్యవివాహాలు చేయడం నేరం

ప్రజాశక్తి - వత్సవాయి : 18 సంవత్సరాల లోపు బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని గ్రామ మహిళా పోలీస్ సిహెచ్ నాగమణి అన్నారు. వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో కిశోర వికాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని చెప్పారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లిళ్లు చట్టరీత్యా నేరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ తీసుకొని చదివించే క్రమంలో ఉండాలని వారిని ఉన్నత శిఖరాలకు ఎదగాల్సిన బాధ్యత తల్లిదండ్రులు లేని వారన్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్టారీత్యా నేరమే కాకుండా వారి అనారోగ్యానికి గురవుతారని, వారి పిల్లల సురుకుగా ఉండరని అంగ వైకల్యం లోపాలతో పుడతారని ఆమె అన్నారు. గుడ్డ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కె సిహెచ్.నాగమణి అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

లచ్చపాలెం గ్రామ ల్యాండ్ రీ సర్వేను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం లచ్చపాలెం గ్రామంలో ల్యాండ్ రీ సర్వేను నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ శనివారం పరిశీలించారు. రీసర్వేపై రైతులకు అవగాహన కలిపించారు. రైతులు అందరు రీసర్వే కార్యక్రమం ఉపయోగించుకోవాలని సూచించారు. రీసర్వే నందు ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలి అని, రైతులు అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ సర్వేయర్లు, విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు.

మధుర ఫలానికి మంచి గిరాకీ

- కొనలేకపోతున్నామంటున్న సామాన్యులు

ప్రజాశక్తి - మైలవరం : మధుర ఫలం మామిడి... వేసవి వచ్చిందంటే మార్కెట్‌ను కనువిందు చేస్తుంది. మామిడికి ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రసిద్ధి. దేశ విదేశాలకు ఇక్కడ నుంచే ఎగుమతి చేస్తుంటారు. దీంతో మామిడిని సామాన్యులు కొనాలంటే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పలువురు వినియోగ దారులు వాపోతున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు మామిడి కాయలు అంటే ఇష్టపడని వారుం డరు. రసాలను చూస్తే నోరూరని వారు ఉండరు. ఆ రసాల ధరలను చూసి వామ్మో... అంటు న్నారు. కాయ సైజును బట్టి రూ.300 వందల నుంచి400 వందల వరకు ధర పలుకుతుంది. బంగినపల్లి అయితే మరో వంద రూపాయలు ధర ఎక్కువగా ఉంది. తినాలనిపించిన ధరలను చూసి వద్దులే అనుకుంటున్నారు. స్థానిక పాత ప్రభుత్వాసుపత్రి వద్ద మామిడి విక్రయాలు గత 20 రోజుల నుండి జరుగుతున్నాయి. మైల వరం పరిసర ప్రాంతాల నుండి రైతులు, వ్యాపారస్తులు ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకే కాయలను తీసు కొస్తుంటారు. వీరి దగ్గర నుండి కొనుగోలు చేసేందుకు ఇబ్రహీంపట్నం, కొండపల్లి, నందిగామ, గొల్లపూడి తదితర ప్రాంతాల నుండి కొంతమంది వ్యాపారస్తులు కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. స్థానికంగా ఉన్న వ్యాపారస్తులు తిరువూరు, నూజివీడు, చీమలపాడు, రెడ్డిగూడెం, కోడూరు, పొందుగల, పుల్లూరు చంద్ర గూడెం, మంగాపురం తదితర ప్రాంతాల రైతుల నుండి కొనుగోలు చేస్తుంటారు. ఏప్రిల్, మే నెలాఖరు వరకు రసాలు దొరుకుతాయి. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల మామిడి దిగుబడి గణనీయంగా తగ్గింది. దీంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.



ధరలు ఆకాశాన్నంటుతున్నాయి : తమ్మిశెట్టి శ్రీనివాసరావు, మైలవరం

మామిడి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొనాలంటే కొనలేని పరిస్థితి నెలకొంది. డజను రూ.300 పైనే చెబుతు న్నారు. సామాన్యులకు మామిడి ధరలు అందుబాటులో లేవు.

ఇంకొల్లు జమలయ్య, తోలుకోడు : రైతు బజార్ల ద్వారా మామిడిని అందించాలి

ప్రభుత్వమే రైతు బజార్ల ద్వారా మామిడిని అమ్మించాలి. ధరలు అప్పుడే అదుపులోకి వస్తాయి. దళారులు ప్రవేశించి అందిన కాడికి దోచు కుంటున్నారు. దిగుబడి తగ్గడంతో అమాంతం ధరలను పెంచారు.

కిశోర వికాసంపై అవగాహన



బాపులపాడు మండలంలో...



గుడివాడ మండలంలో...



పమిడిముక్కల మండలంలో...



పామర్రు మండలంలో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : స్త్రీ శిశు సంక్షేమ శాఖ గన్నవరం ప్రాజెక్టు పరిధిలో గల బాపులపాడు మండలం కానుమోలు సెక్టార్‌లో రెండవ రోజు కిషోర వికాసంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ పి వెంకటలక్ష్మి మాట్లాడుతూ కిశోర వికాసం 2.0 వేసవి శిబిరం కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఉద్యోగులు సిబ్బంది విజయ వంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 2 వ తేదీ ప్రారంభం అయిన వేసవి శిక్షణ శిబిరం జూన్ 10 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులు, ఆరోగ్య కార్యకర్తలను సమన్వయం చేసుకుని నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వై జర్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమంలో భాగంగా గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలం సచివాలయాల పరిధిలో అంగన్వాడి కేంద్రాల్లో కిశోర వికాసం 2.0 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈ వాణి మాట్లాడుతూ యుక్త వయసు బాలికలు ఈ వేసవి ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిషోర్ బాలికలు వేసవి ఎండల్లో బయట తిరగకుండా తమ సమయాన్ని వధా చేసుకోకుండా ఈ శిబిరాలలో అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి చర్చా గోష్టులు, వివిధ సంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. మండలంలోని కవుతరం, డోకిపర్రు గుడ్లవల్లేరు సెక్టర్ల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాలలో అంగన్వాడి కార్యకర్తలు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు, ఆశ వర్కర్లు, రిసోర్స్ పర్సన్స్, కిషోర్ బాలికలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందివాడ** : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కిశోరి వికాసం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా డిసిపిఒ జె.స్వరాజ్యం పాల్గొని కిశోరి బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎన్.నాగ శిరీష, బి కే డి భవాని, ఎమ్ఎస్ కె, ఏఎన్ఎం పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ మండలంలోని అన్ని సచివాలయ కార్యాలయాల్లో కిశోరి వికాసం వేసవి శిబిరాలు శనివారం ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా దొండపాడు సచివాలయ మహిళా పోలీస్ థెరిస్సాకౌమార బాలికల సమస్యలు, ఆరోగ్యంగా ఎలా ఉండాలి, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ మానవ అక్రమ రవాణా, పిఓసిఎస్ఓ చట్టం బాల్య వివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ తదితర విషయాల గురించి వివరించారు. ఈ వేసవి శిబిరం ద్వారా నేర్చుకున్న అంశాలు తమ భావి జీవితంలో ప్రతి అడుగులోనూ నెమరువేసుకుంటూ ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దొండపాడు, మోటూరు, మల్లాయిపాలెం సెక్టార్ లీడర్‌లు టి వాణి, రేణుకాదేవి, గీత, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, సుజాత రాణి, మహిళా పోలీస్‌లు బి పద్మావతి, రామలక్ష్మి, అంగన్‌వాడీ ఆయాలు, ఎఎన్ఎమ్‌లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడ ముక్కల** : పమిడిముక్కల మండలంలోని కష్ణాపురం, పమిడిముక్కల అంగన్వాడి కేంద్రాల్లో కిషోరి వికాసంపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మన్నే ఝాన్సీరాణి, అంగన్వాడి టీచర్లు ఆనంద్ కుమ కుమారి, విజయనిర్మల, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : తోట్లవల్లూరు సచివాలయంలో నిర్వహించిన కిషోరి వికాసం కార్యక్రమంలో ఎమ్ ఎస్ కె శిరీష, ఏ ఎన్ ఎమ్ లు కమలాక్షి, కుసుమ, అంగన్వాడి కార్యకర్తలు కోకిలారాణి, పార్వతి, రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు:** సమాజంలో అన్ని విషయాల పట్ల కిషోర్ బాలికలు అవగాహన కలిగి ఉండాలని పామర్రు ఐసిడిఎస్ సూపర్వైజర్ యస్. విజయకుమారి అన్నారు. శనివారం మండలంలోనీ పెదమద్దాలిలో సచివాలయ కార్యాలయంలో కిషోర్ బాలికల వికాస వేసవి శిబిరం స్థానిక అంగనవాడి కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమార బాలికల సమస్యలు, ఆరోగ్యంగా ఎలా ఉండాలి, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, మానవ అక్రమ రవాణా, పిఓసిఎస్ఓ చట్టం బాల్య వివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ తదితర విషయాల గురించి వివరించారు. మహిళా పోలీస్ ఎన్. మమత అంగన్వాడి కార్యాలయాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులిగడ్డ సర్పంచ్‌కు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్‌కు సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా బీసీ సెల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ చెన్ను రంగారావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దాల వీరస్వామి, ముస్లిం మైనార్టీ నాయకులు విజయ్‌కుమార్‌ను ఘనంగా సన్మానిం చారు. విజయ్ కుమార్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్తమ అవార్డులు అందు కోవాలని ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ పాల్గొన్నారు

వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి ఉయ్యూరు : గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞా నం సంపాదించుకోవాలని గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎ. కష్ణమోహన్ అన్నారు. ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో వేసవిశిక్షణ శిభిరాన్ని శనివారం సందర్శించారు. శిభిరంలో నేర్పుతున్న ఆట పాటలు, పుస్తక పఠనంపై విద్యార్థులను ఆరా తీశారు. రికార్డులు పరిశీలి ంచి సంతప్తి వ్యక్తం చేశారు. వేసవి శిక్షణ శిభిరానికి తలితండ్రులు పిల్లలను పంపించి వేసవి శెలవులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ శిభిరం వివరాలను గ్రంథాలయ అధికారి బి.రమణి డైరెక్టర్కు తెలిపారు. **ప్రజాశక్తి - పామర్రు** : మండల పరిధిలోని జమీ గొల్వే పల్లిలో శాఖా గ్రంథాలయం లో విజ్ఞాన శిబిరాలలో భాగంగా మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విజ్ఞాన శిబిరాలలు విద్యార్థులలో దాగివున్న సజనాత్మకత ఎన్నో ఆవిష్కరణలకు కారణమవుతుందని, విద్యార్థుల ఆలోచన శక్తికి, మానో వికాసానికి, వారిలో దాగివున్న నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటివి దోహదపడతాయని అన్నారు. గ్రంథాలయ అధికారి వి. నాగ సురేష్ మహిళా మండలి సభ్యులు పి పద్మావతి గ్రంధాలయ పాఠకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉపాధి హామీ కూలీల కు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ నెల 5వ తేదీ ఉంగుటూరు ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల నాయకులు వెంకటేశ్వ రావు కోరారు. శనివారం మండలంలోని సంఘ కార్యాల యంలో విలేకరులతో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, పని ప్రదేశాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని, మేట్లకు గతంలో మాదిరిగా పారితోషికం చెల్లించాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, కనీస వేతనంగా రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పామర్రు:** ఈనెల 5వ తేదీన కార్మిక సమస్యలపై గళం విప్పేందుకు పామర్రు లోని మండల పరిషత్ కార్యాలయాల వద్ద ధర్నాకు వ్యవసాయ కార్మికులందరూ కలిసి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణ సిపిఎం మండల కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్‌లు పిలుపు నిచ్చారు. శనివారం పామర్రు మండలం జమ్మి దగ్గు మిల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లా డుతూ ఉపాధి హామీ కార్మికులకు, కనీససౌకర్యాలు కల్పించకుండా, బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించ కుండా, యంత్రాలతో పని చేయించి ఉపాధి నిధులతో సిమెంట్ రోడ్లు ప్రభుత్వ భవనాలు నిర్మించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.



పామర్రు మండలంలో మాట్లాడుతున్న శీలం నారాయణరావు

ఆర్థిక, అభివృద్ధి గ్రామంగా కూచిపూడి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ ఆర్థిక సంవత్సరంలో కూచిపూడి గ్రామాన్ని ఆర్థికంగా అభివద్ధి పరచడంతో పాటు ఆదాయ వనరులను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్ జి ఎస్ ఏ)కింద 5 కోట్ల రూపాయల నిధులను సమకూర్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫరీద్ జైద్ లతో కలిసి కూచిపూడి గ్రామం, నాట్య కళ అభివద్ధి అంశాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి గ్రామ ఆర్థిక అభివద్ధికి, ఆదాయం పెంపుదలకు5 కోట్ల రూపాయలను కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ కమిషనర్ వి ఆర్ కష్ణ తేజ నుండి ఉత్తర్వులు అందాయన్నారు.కూచిపూడి గ్రామంలో కూచిపూడి నాట్యకళకు పునర్జీవం పోయుటకు, పూర్వ వైభవం తీసుకోవచ్చుటకు అందరూ కలిసికట్టుగా కషి చేయాలన్నారు. ముఖ్యంగా కూచిపూడి గ్రామంలోని గురు శిష్య పరంపరను కొనసాగించే విధంగా వారసత్వ కుటుంబాలను ప్రోత్సహిం చాలన్నారు. వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సి ఉందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు డిఆర్‌డిఏ పిడి హరిహరనాథ్, జెడ్పిసిఈఓ కే.కన్నమ నాయుడు, డీఈవో పీవీజే రామారావు, డిప్యూటీ ఈవో పద్మారాణి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలోని గుర్రపు చెరువు వద్ద శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ప్రముఖులు శీలం అశ్విని కుమార్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వ రరావు, ఎంపీపీ తుంగల సుమతిదేవి, గ్రామ సర్పంచ్ గోరు ముచ్చు ఉమా పాల్గొన్నారు

అయ్యంకిలో అక్రమంగా మట్టి తవ్వకాలు



మట్టి తవ్వకాలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మొవ్వ : అయ్యంకి గ్రామంలో గత రెండు రోజులుగా అక్రమంగా అనుమ తులు లేని మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికా రులు దానివైపు కన్నెత్తి చూడ కపోవటం పట్ల పలువురు అనుమానాలను వ్యక్తపరు స్తున్నారు. గ్రామ చివర నివాస గహాలమధ్యలో ఉన్న చెరువు పూడికలు తీయడం పట్ల అటు అధికారులు కానీ ఇటు మైనింగ్ శాఖ కానీ ఏ విధమైన అనుమతులు ఇచ్చినట్లు లేవని తెలుస్తోంది. ఇటీవల మండల తహసిల్దారు కే మస్తాన్ సచివాలయ విఆర్ఓ వాళ్ళతో సమావేశం ఏర్పాటు చేసి అనుమతులు లేని మట్టి తవ్వకాలపై నిఘా పెట్టి తెలియపరచాలని ఆదేశాలు జారీ చేశారు. గత వారంలో కూడా కారకంపాడు పొలాల్లో అనుమతి లేకుండా జెసిబి తో తవ్వి ట్రాక్టర్లతో వేరే ప్రాంతాలకు తరలించడం సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ సంఘటన స్థలానికి వెళ్లగా ఓ ప్రజాప్రతినిధి ఫోన్ కాల్‌తో వెనుదిరిగినట్లు సమాచారం.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి శ్రేణులంతా నా కుటుంబ సభ్యులేనని వారికి పార్టీ తరపున కాకుండా వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం రోడ్డులో తాటి ముంజలు కోస్తూ ప్రమాదవ శాత్తు మరణించిన చౌటపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ మహ మ్మద్ కుటుంబ సభ్యులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరామ ర్శించారు. అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇస్తూ, రూ.50వేలు వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించారు. మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : క్రీడల వల్ల మానసిక ఉల్లాసానికి శారీరిక దారుఢ్యానికి దోహద పడతాయని స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. శనివారం వత్సవాయి జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు సమయస్ఫూర్తితో ఆటలు ఆడాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులను ఎంఎల్ఎ అభినందించారు. క్రీడాకారులతో పరిచయ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, చిట్టూరి రమేష్, ఉప్పు గంట్ల రాధాకృష్ణ, కొణతాల రామకృష్ణ, మన్నె నారాయణరావు, నరమనేని శ్రీను, నెల్లూరి శ్రీను, చెన్న బాలకృష్ణ, మండల సమైక్య కృష్ణవేణి, ఏసుపోగు రవి, రాయల మోహన్‌రావు, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, దారెల్లి చిరంజీవి, బొల్లం పురుషోత్తం, మార్కపుడి వంశి, ఆదిమళ్ల రమేష్, అన్నెపాక దుర్గ, దాసు, వడ్లమూడి అజేష్, పిఇటి బాబూరావు, షేక్ దూద్ కె, షేకు సైదా, రాయబారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మధుమిత కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు :

మూడురోజుల క్రితం విస్సన్నపేట మండలం, తెల్లదేవరపల్లిలో యూట్యూబర్ వేంపాటి మధుమిత (23) మృతిపై విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు, స్నేహితులు తిరువూరు మెయిన్ రోడ్డులోని శివాలయం సెంటర్లో బైటాయించి ఆందోళన చేశారు. న్యాయం చేసేవరకు కదిలేదు లేదని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనితో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో సిఐ గిరిబాబు, ఎస్ఐ సత్యనారాయణలు సిబ్బందితో వెళ్లి ఆందోళన చేస్తున్న వారిని బలవంతంగా లాగేసి జీపు ఎక్కించి తిరువూరు, గంపలగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధుమిత మృతికి ప్రధాన కారణం తెల్లదేవర పల్లి గ్రామానికి చెందిన బొల్లిపోగు ప్రతాప్, అతని భార్య అని, వారిపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఏప్రిల్ 30న రాత్రి ఆమె మృతిచెందగా మృతదేహాన్ని పోలీసులు మే 1న తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏ.కొండూరు మండలం గ్రామానికి చెందిన మధుమిత తల్లిదండ్రులు వెంపాటి అప్పారావు, లావణ్యలు కొడుకు, కూతురు (మధుమిత)తో కలిసి గతకొన్ని సంవత్సరాల నుండి తిరువూరులో ఉంటున్నారు. మధుమిత హైదరాబాదులో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తుంది. తిరువూరు వచ్చిన ఆమెకు ప్రతాప్ ఫోన్ చేస్తే విస్సన్నపేట వెళ్లిందని, అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ తెల్లదేవరపల్లిలోని తన అమ్మమ్మ ఇంట్లో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు సృష్టించారని కుటుంబ సభ్యులు చెప్పారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలపై నిర్లక్ష్యం

వీక్షణం

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో గత నెల 15వ తేదీ నుండి నేషనల్ హెల్త్ మిషన్ కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్ఒలు), హెల్త్ ప్రొవైడర్లు నిరసనలకు దిగారు. ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనా లేకపోవడంతో గల నెల 28వ తేదీ నుండి విధులకు హాజరవ్వకుండా శాంతియుతంగా సమ్మె బాటపట్టారు. ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎపిఎంసిఎ) పిలుపు మేరకు వందలాది మంది సమ్మెకు దిగి నిరసనను కొనసాగిస్తున్నారు. మచిలీపట్నం, విజయవాడ నగరాలతోపాటు రెడ్డిగూడెం, తిరువూరు, మైలవరం, వత్సవాయి తదితర ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్నారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ ఆందోళనను కొనసాగిస్తున్నారు. కొన్నిచోట్ల మోకాళ్లపై, ఒంటికాళ్లపై నిలబడి నిరసనలు తెలిపారు. ఎమర్జెన్సీలో సేవల్లో మాత్రం అందుబాటులో ఉంటున్నారు. వీరి సమ్మెకు ఎపిఎన్‌జిజిఒలు కూడా మద్దతు తెలుపుతున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. కానీ చాలీచాలని జీతాలతో కాలం గడుపుతున్నారు. ప్రభుత్వాలు మారినా వారి జీవితాలు మాత్రం మారడంలేదు. ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్ఎంల కింద పనిచేస్తూ జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆరేళ్ల క్రితం ఆయుష్మాన్ భారత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా విధుల్లోకి తీసుకుని నేటికీ ఉద్యోగ భద్రత లేని విపత్కర పరిస్థితుల్లో వారు సమ్మెబాట పట్టారు. వారికి ఇస్తున్న అలవెన్స్‌లో కూడా ప్రభుత్వం కోత పెడుతోంది. రూ.25 వేల వేతనంతోపాటు నిర్వహణ, పని ప్రగతి ఆధారిత ప్రోత్సాహం కింద రూ.15 వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ నిధులను కూడా వివిధ కారణాలతో కోతపెడుతున్నారు. కొంతమందికి రూ.7,500, మరికొంత మందికి రూ.10 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. కానీ పూర్తిగా రూ.15 వేలు చెల్లిస్తున్న దాఖలాలు లేవు. చాలా చోట్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు సొంత భవనాలు లేవు. అద్దెకు తీసుకుని నడుపుతున్న భవనాలకు ప్రభుత్వం సరిగా అద్దె చెల్లించడంలేదు. దీంతో అద్దె, విద్యుత్ ఛార్జీల కూడా సిహెచ్ ఒలే చెల్లించు కుంటున్నారు. నిర్వహణ నిధులను కూడా విడుదల చేయడం మానేసింది. ఈనేపథ్యంలో ప్రభుత్వం... ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులతో సమానంగా వేతనాలు, 23 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఆరేళ్ల దాటిన సిహెచ్ఓలను క్రమబద్ధీకరించాలని, ప్రతి నెలా జీతంతోపాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని, ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న క్లినిక్‌ల అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఇపిఎఫ్‌ను పునరుద్ధరించాలని, నిర్దిష్టమైన జాబ్‌చార్టును ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల వద్ద ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నారు. వైద్య సేవలకు బ్రేక్ పడడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళా రోగులు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ప్రభుత్వం స్పందించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

- ఎం.బి.నాథన్

చెస్ పోటీలు ప్రారంభం

స్కాట్ స్టైన్ స్కూల్లో సందడి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కానూరులోని స్కాట్ స్టైన్ స్కూల్‌లో శనివారం రాష్ట్ర స్థాయి అండర్ బి 9 బాల బాలికల చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది. తొలుత పోటీలను స్కూల్ సిఇఒ జాహ్నవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. చెస్ ఆడటం వల్ల విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. తమ విద్యా సంస్థలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు తమ పాఠశాల ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ సెక్రటరీ ఎస్.ఎస్.ఫణి కుమార్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ నాడు బాలురలో 96 మంది, బాలికల్లో 37 మంది, పాల్గొన్నారని తెలిపారు. పోటీలు ఏడు రౌండ్లుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరచిన బాల, బాలికల్లో ఇద్దరిని జూన్‌లో జరిగే జాతీయ స్థాయి చెస్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని తెలిపారు . ఈ పోటీలలో భాగంగా తొలి



రోజు విజేతల వివరాలు తెలిపారు.

బాలురు : తొలి రోజు శనివారం నాలుగు రౌండ్లుగా పోటీలు జరిగాయన్నారు. నాలుగు రౌండ్లు ముగిసే నాటికి వి.హితేష్ (నెల్లూరు), పి.జస్వంత్ (ప్రకాశం), ఎ.శశాంక్ (వెస్ట్ గోదావరి), ఎ.ప్రభంజన్ నాయుడు మొదటి నాలుగు స్థానాలలో నిలిచారని అన్నారు.

బాలికలు : వి.మోధితా రెడ్డి (తిరుపతి), డి.మోక్ష సత్య ఆద్య (ఈస్ట్ గోదావరి), జి.సహస్ర (నెల్లూరు) వరుసగా మూడు స్థానాలలో నిలిచారు.

6న ఆకాశవాణిలో రఘునందన్ కవితలు ప్రసారం

ప్రజాశక్తి - తిరువూరు :

తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ రచించి, పఠించిన కవితలు 6వ తేదీ రాత్రి 8 గంటలకు ఆకాశవాణి విజయవాడ ఎ కేంద్రంలో ప్రసారం కానున్నాయి. పలు సామాజిక అంశాలపై రచించిన కవితలను గత నెల 21న విజయవాడ ఆకాశవాణి అధికారులు రఘునందన్‌ను ఆహ్వానించి కేంద్రంలో రికార్డు చేశారు. 1983 నుంచి రఘునందన్ రచించిన అనేక వందల కవితలు కథానికలు, వ్యాసాలు ఆకాశవాణిలో ప్రసారం అయ్యాయి. ఈ సందర్భంగా తిరువూరు రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు, పలువురు సాహిత్యాభిమానులు రఘునందన్‌ను అభినందించారు.

7న 'ప్రజాభేరి'ని విజయవంతం చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ భారాలు తగ్గించాలని, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని కోరుతూ విజయవాడ సిపిఎం ఆధ్వర్యంలో 7న చేయనున్న ప్రజా భేరి కార్యక్రమాన్ని జయప్రదం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. స్థానిక శ్రీశ్రీ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న ఉదయం గుణదల విద్యుత్ సౌధా వద్ద నిర్వహించే 'ప్రజా భేరి'లో విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పెంచిన విద్యుత్ సుంకం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆదానీ సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. ప్రజా నిరసనను గుర్తించి, విద్యుత్ ఒప్పందాలు, భారాలను ఉపసంహరించుకోకపోతే, మరో బషీర్‌బాగ్ ఉద్యమానికి తెరలేపాల్సి వస్తోందని హెచ్చరించారు. సెకీ ఒప్పందం ప్రకారం బాకీ చెల్లింపులు 25 సంవత్సరాల పాటు ఈ ప్రభుత్వానికి అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. నేడు మోడీ, ఆదానీకి భయపడి విద్యుత్ భారాలు మోపుతూ స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం బిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాభేరి కరపత్రాన్ని నాయకులు



మీడియాతో మాట్లాడుతున్న కాశీనాథ్

ఆవిష్కరించారు. ఎపి రాష్ట్ర రాజధాని అమరావతి పున: నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి శుక్రవారం వచ్చిన దేశ ప్రధాని మోడీ గత 10 సంవత్సరాల నాడు ఇదే కార్యక్రమానికి గుప్పెడు మట్టి, చెంబుడు నీళ్లు తెచ్చి, ఈ రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టి వెళ్లాడని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం, రైల్వేజోన్, కడప ఉక్కుఫ్యాక్టరీ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధులు తదితర అనేక డిమాండ్స్‌ను అటు ప్రధాని మోడీ కానీ, ఇటు సిఎం, డిప్యూటీ సిఎం ఏ ఒక్కరూ కూడా ప్రస్తావించకపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, పి కృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:

పట్టణ సమీపంలోని చిల్లకల్లు మెయిన్ రోడ్‌లో గల శుభమస్తు కళ్యాణ మండపం సమీపంలో జగ్గయ్యపేట చెరువు బజారుకు చెందిన యువకుడు దుర్మరణం పాలయ్యాడు. సేకరించిన సమాచారం మేరకు జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారుకు చెందిన దేవరకొండ సాయి (28), తమ్మిశెట్టి వాసులు నందిగామ నుండి ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి వస్తుండగా పట్టణ సమీపంలోని శుభమస్తు కళ్యాణ మండపం వద్ద శుక్రవారం రాత్రి లారీ రివర్స్ చేస్తుండగా వెనక భాగంలో బైక్‌ను కొట్టింది. ఈ ఘటనలో దేవరకొండ సాయి సంఘటనాస్థలంలోనే మృతి చెందాడు. వెనక కూర్చున్న తమ్మిశెట్టి వాసుకి కాలు విరిగింది. జగ్గయ్యపేట ఎస్ ఐ 2 వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.